క్లుప్తంగా

6వ వార్డు ఏకగ్రీవం



డిక్లరేషన్ అందుకుంటున్న వార్డు మెంబర్ గోవిందప్ప

రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు పంచాయతీ 6వ వార్డు ఉప ఎన్నికలకు సంబంధించి మొత్తం 4 నామినేషన్లు దాఖలు కాగా, 2 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట రమేష్ తెలిపారు. మరో నామినేషన్ ఉపసంహరించుకున్నారు. దీంతో వైఎస్సార్ సీపీ మద్దతుదారుడైన గోవిందప్ప వార్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆయనకు డిక్లరేషన్ అందజేశారు. గోవిందప్పను మండల కన్వీనర్ బాబురెడ్డి,ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మల్లిక తదితరులు అభినందించారు.

కరిడిమొడుగు 4వ వార్డు మెంబర్..



కరిడిమొడుగు వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన శ్రీనివాసులు నాయుడు

పలమనేరు: మండలంలోని కరిడిమొడుగు పంచాయతీ 4వ వార్డు మెంబర్ ఎన్నిక సోమవారం ఎన్నికల అధికారి బాలసుందరం ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ హంస వేణి, అధికారుల సమక్షంలో గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడును ఇరు పార్టీలు 4వ వార్డు మెంబరుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విద్యాసాగర్, ఈఓఆర్డీ గిరిధర్ తదితరులు ఆయనకు డిక్లరేషన్‌ను అందజేశారు.

'స్పందన' సమస్యలపై నిర్లక్ష్యం వద్దు



సమస్యలను ఆలకిస్తున్న చైర్‌పర్సన్ పవిత్ర

పలమనేరు: 'స్పందన'లో వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖలకు పరిష్కారం కోసం పంపారు. పలమనేరు పరిరక్షణ సమితి నిర్వాహకులు నరసింహులు పట్టణంలోని పలు ప్రజా సమస్యలను ఆమెకు విన్నవించారు. కార్యక్రమంలో వరకూ వ్యక్తిగత సమస్యలు, ఐదు పట్టణ సమస్యలపై వినతులందినట్టు ఆమె తెలిపారు.


గడ్డి కత్తిరింపు యంత్రాల పంపిణీ



రైతులకు యంత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మసూద్

సోమల: మండలంలోని కందూరు పంచాయతీలో సోమవారం ఆరుగురు పాడి రైతులకు రాయితీపై గడ్డి కత్తిరింపు యంత్రాలను సర్పంచ్ మసూద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సహదేవ, సురేష్ పాల్గొన్నారు.

సదుంలో..



సదుంలో..

సదుం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో పాడి రైతులకు రాయితీపై గడ్డి కత్తిరింపు యంత్రాలను పంపిణీ చేశారు. మండలానికి 25 యంత్రాలు వచ్చాయని పశువైద్యాధికారి సుబ్రమణ్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, హనుమంతరెడ్డి, వెటర్నరీ సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాల పరిశీలన

పలమనేరు: మండలంలోని అటవీ గ్రామమైన జగమర్ల ఎస్టీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల విద్యాసామర్థ్యాలను ఎంఈఓ లీలారాణి సోమవారం పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యతను చూశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా? అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, సీఆర్పీ పాల్గొన్నారు.

17న పలమనేరులో 'ప్రత్యేక స్పందన'

పలమనేరు: తమ కార్యాలయంలో ఈ నెల 17న గురువారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో కలసి ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ కుప్పుస్వామి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పల్లెసీమల అభివృద్ధికి పెద్దపీట



జగమర్లలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

● పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: పల్లె సీమల అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం తమదేనని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలోని జగమర్లలో నూతన రైతు భరోసా, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పరిపాలనతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని భావించే జగనన్న ఇళ్ల ముంగిటకే ప్రభుత్వ సేవలను అందేలా చేశారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి గురించి ప్రశ్నించే టీడీపీ నాయకులకు ఇక్కడి సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు, గ్రామాల్లోనే ప్రజలకు అందుతున్న సేవలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నాటి కోవిడ్ నుంచి ఇప్పటివరకూ ఎవరు అండగా నిలిచారో ప్రజలకు బాగా తెలుసునని, ఎవరికి పట్టం కట్టాలో ఇప్పటికే వారు తనిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రోజా, సర్పంచ్ విజయ్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలాజీ నాయుడు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, ఆస్పత్రి కమిటీ అధ్యక్షులు చెంగారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారెడ్డి, సచివాలయాల అధ్యక్షులు తిరుమలేష్, ఈశ్వర్‌రెడ్డి, హౌసింగ్ డీఈ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ విద్యాసాగర్, తహసీల్దార్ కుప్పుస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమం



లబ్ధిదారురాలితో మాట్లాడున్న ఎమ్మెల్సీ భరత్

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ అన్నారు. సోమవారం మండలంలోని గుండ్లసాగరం గ్రామ పంచాయతీ గుత్తర్లపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామంలోని 85 కుటుంబాలకు ఆయన కలిసి వారు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. జగనన్న ప్రభుత్వంలోనే తమకు న్యాయం జరిగిందని, అన్ని పథకాలు వలంటీర్లు అందిస్తున్నారని చెప్పారు. గ్రామాలలోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, ఇంటింటికీ కుళాయిలు వేసి నీటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. ఇళ్ల వద్ద మురుగు నీరు నిల్వ లేకుండా కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ నాగరాజు, రామమూర్తి, ఎంపీటీసీ శ్రీకాంత్, కో–ఆప్షన్ మెంబర్ అన్సర్, ఈఓపీఆర్‌డి శంకర్, ఏపీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

డ్రిప్‌ల పనితీరుపై పరిశీలన



వి.కోట: డ్రిప్ కంపెనీలు డ్రిప్‌లలో టెక్నికల్ విధి విధానాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఏపీఎంఐపీ వెంకటేశ్వర్లు, ఏపీడీ బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. సోమవారం మండలంలోని పాముగానిపల్లె స్కిఫర్ కంపెనీ డ్రిప్ ఫీల్డ్‌ను సందర్శించారు. డ్రిప్ పరికరాల నిర్వహణ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు డ్రిప్‌ల వాడకంలో పలు సూచనలు చేశారు. అధికారులు పవన్, సంధ్య, వివిధ కంపెనీల డీఈఓలు పాల్గొన్నారు.

బదిలీ టీచర్‌కు వీడ్కోలు సన్మానం



సుధాకర్‌ను సన్మానిస్తున్న సహోపాధ్యాయులు

సదుం: మండలంలోని గంటావారిపల్లె ప్రాథమిక పాఠశాల టీచర్ సుధాకర్ ఇటీవల కేవీ పల్లె మండలానికి బదిలీ అయ్యారు. ఈనేపథ్యంలో ఆయనను పాఠశాలలో సోమవారం సన్మానించి సేవలను కొనియాడారు.ఎంఈఓలు శ్రీరాములు, దామోదర, హెచ్ఎంలు రామచంద్రయ్య, సుమతి, టీచర్లు మోహన్‌కుమార్‌రెడ్డి, కృష్ణమూర్తి, గంగిరెడ్డి, మురళి పాల్గొన్నారు.

ఘనంగా 'నాభూమి-నాదేశం'



పెద్దపంజాణి : కోగిలేరులో..



చౌడేపల్లె : పెద్దకొండామర్రిలో ..



సోమల : పెద్ద ఉప్పరపల్లెలో..



సదుం: ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు, అధికారులు

పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరులో సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నాభూమి–నాదేశం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప మాట్లాడారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ భాస్కర్, ఎంపీటీసీ పరంధామ, పీఎస్ మహేశ్వర్, నాయకులు శివశంకర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, సునీల్ రెడ్డి, అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేపల్లె మండలంలో..

చౌడేపల్లె: మండలంలోని పెద్దకొండామర్రి, గడ్డంవారిపల్లె, పరికిదొన, వెంగళపల్లె, దిగువపల్లె గ్రామాల్లో నాభూమి–నాదేశం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ సుధాకర్, ఉపాధి సిబ్బంది , సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు. అనంతరం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ జయసుధమ్మ, భాగ్యవతి, లక్ష్మీదేవమ్మ, నాగరత్న, సోని, ఏపీఓ శ్రీనివాస్, జేఈ ధనుంజయుడు, టీఏ అమరనాథ్, ఎంపీటీసీ శ్రీరాములు, నేతలు నాగభూషణరెడ్డి, బాబురెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమల మండలంలో..

సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె, అన్నెమ్మగారిపల్లె, పేటూరు పంచాయతీలలో నాభూమి–నాదేశం కార్యక్రమం నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సర్పంచులు భారతి, వనజమ్మ, విమల, ఎంపీటీసీలు రజియా, సర్వేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు వేణుగోపాల్ రెడ్డి, రమణారెడ్డి, మహబుబ్ బాషా, బావాజాన్, సంఘమిత్రలు పాల్గొన్నారు.



మతుకువారిపల్లెలో నిర్వహిస్తున్న ర్యాలీ

79ఏ చింతమాకులపల్లెలో..

సదుం: మండలంలోని 79ఏ చింతమాకుల పల్లె సచివాలయంలో సోమవారం నాభూమి–నాదేశం కార్యక్రమం నిర్వహించారు. శిలాఫలకం ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ మల్లికార్జుననాయుడు మాట్లాడారు. గురురెడ్డి, ఏపీఓ శివశంకర్, వలంటీర్లు పాల్గొన్నారు.

మతుకువారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): ప్రతి ఒక్కరూ మాతృభూమిని గౌరవించి మన దేశంపై భక్తి భావం పెంపొందించుకుందామని మతుకువారిపల్లె సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం నాభూమి–నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవాలన్నారు. ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. చల్లావారిపల్లె, పాతపేట, పాళ్యం, దేవళంపేట పంచాయతీలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. హేమసుందరరెడ్డి,ఉషారాణి, నటరాజ, మంజుల, మునస్వామి, సదాశివరెడ్డి, శివ, రమణ ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజశేఖర్, ఏపీఓ షౌకత్‌అలీ, ఈసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



పలమనేరు: నాభూమి–నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ అధికారులు పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోదులు టీసీ రాజన్, రామమూర్తి భార్య జయమ్మను సోమవారం ఘనంగా సన్మానించారు. వారి సేవలను ప్రస్తుతించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మున్సిపల్, రెవెన్యూ, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

సోమల: స్థానిక ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఉండడడంతో ప్రభుత్వ సేవలకు అంతరాయం కలగకుండా విద్యుత్ స్తంభాలు సోమవారం ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో ఏఈ మహేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజ, లైన్ ఇన్‌స్పెక్టర్ మస్తాన్ రెడ్డి, లైన్‌మెన్ చిన్నప్పరెడ్డి పాల్గొన్నారు.

● మానవహారం



వి.కోట: 76వ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని పట్టణంలోని సీవీఆర్ఎం కళాశాల విద్యార్థులు వినూత్నంగా చాటారు. సోమవారం 76 అంకె ఆకృతితో మానవహారం ఏర్పాటు చేసిఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోపిరెడ్డి, ప్రిన్సిపల్ యుగంధర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.